# డిజిటల్ కార్డులు రెడీ అవుతున్నాయి




జనపదం, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు అందజేసే ప్రక్రియ త్వరలో ప్రారంభం కాబోతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్‌లపై సోమవారం సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు.మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతికుమారి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. సందర్భంగా డిజిటల్ కార్డుల జారిపై సాధ్యసాధ్యాయులు సాంకేతిక అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు.

# జీవో 99 ఎత్తి వేయాలి

**హైడ్రా కూల్చివేతలపై కేఏ పాల్ హైకోర్టులో పిల్..**



జనపదం, హైదరాబాద్: హైదరాబాదులో కూల్చివేతలను వెంటనే నిలిపివేలని కే ఏ పాల్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. GO నెంబర్ 99 మీద స్టే ఇవ్వాలని సోమవారం హైకోర్టు జడ్జిని ఆశ్రయించారు. హైదరాబాద్ నగర ప్రజలు హైదరాబాద్ వల్ల భయ భ్రాంతులకు లోనవు వుతున్నారని, ఆదివారం వస్తే అడలిపోతున్నారని ఎప్పుడు ఏ భవనం కులుతుందో అర్థం కావడం లేదని అందుకే జీవో 99 ని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కేఏ పాల్ తన పిటిడషన్ లో కోరారు.


# జనపదం

JANAPADHAM

3 PM

తెలుగు దినపత్రిక


హైదరాబాద్ | సోమవారం 30 సెప్టెంబర్ 2024 |




# 56 రోజుల్లోనే ఫలితాలు

## అక్టోబర్ 9 న నియామక పత్రాలు

**జనపదం, హైదరాబాద్:** గత జులై 18 నుంచి ఆగస్ట్ 5 వరకు ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షల ఫలితాలను సోమనవారం వెల్లడించింది. ఈ మేరకు సచివాలయంలో డీఎస్సీ-2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. 56 రోజుల్లోనే ఈ ఫలితాలను వెల్లడించడం గమనార్హం. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 11062 టీచర్ ఉద్యోగాల భర్తీకి విశేష కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. 1:3 ప్రాతిపదికన ఫలితాలు విడుదల చేసామని చెప్పారు. దసరా లోపు ఫైనల్ నియామకాలు పూర్తి చేస్తామని, అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒకే ఒకసారి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందని, పదేళ్లలో వాళ్లు చేపట్టిన ఉపాధ్యాయ నియామకాలు కేవలం 7,857 మాత్రమేనని విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన గత ప్రభుత్వానికి లేదని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ మొదలు పెట్టామని పేర్కొంటూ విద్యకు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణలో పేదలకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ ఆకాంక్ష అని అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే 30వేల ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని టెట్ నిర్వహణ తర్వాతే డీఎస్సీ నిర్వహించామని వివరించారు,



## టీజీపీస్సీని ప్రక్షాళన చేసాం..

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను త్వరలోనే ప్రక్షాళన చేస్తామని సీఎం చెప్పారు. గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించి తెలంగాణ పునర్నిర్మాణంలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తామన్నారు. మొదటి ఏడాదిలోనే 60వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తోందని, 100 నియోజకవర్గాల్లో 20 నుంచి 25ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు, గత ప్రభుత్వం టీచర్ల పదోన్నతులు, బదిలీలు చేపట్టలేదని, మా ప్రభుత్వం వివాదాలకు తావు లేకుండా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసిందని చెప్పారు.




## ఎందుకీ నిర్లక్ష్యం

**- 1962 ఉద్యోగులకు బాసటగా మాజీ మంత్రి హరీష్**

**జనపదం, హైదరాబాద్:** 1962 అంబులెన్స్ సేవల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, 6 నెలలుగా వేతనాలు అందంచక పోవడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూగజీవాల వద్దకే వైద్య సిబ్బంది వచ్చి తక్షణ చికిత్స అందించేందుకు గాను కెసిఆర్ గారు ప్రారంభించిన 1962 -పశువైద్య సంచార వాహన సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం శోచనీయమని హరీష్ ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు సైతం పొంది దేశానికే రోల్ మోడల్ గా నిలిచిన గొప్ప కార్యక్రమ నిర్వహణను గాలికి వదిలేసి మూగజీవుల రోదనకు కారణమవుతున్నదన్నారు. ఒకవైపు వాహనాల్లో మందుల కొరత కారణంగా అత్యవసర పరిస్థితుల్లో మూగజీవుల ప్రాణాలు కాపాడాలనే సదాశయం నీరుగారి పోతుండగా..మరోవైపు వాహన డ్రైవర్, డాక్టర్, ఇతర సిబ్బందికి వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారి ఆవేదన చెందుతున్నరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 1962 వాహనాల్లో మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలని, ఉద్యోగ సిబ్బందికి ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేసారు.

# పొలిటికల్ బాస్‌ల కోసం పనిచేస్తావా?

**జనపదం, హైదరాబాద్:** వెనకా... ముందు చూడకుండా... చట్టాలను, న్యాయస్థానాలను పట్టించుకోకుండా... వీకెండ్ వస్తే చాలు... ఆక్రమణల పేరుతో కూల్చివేతలు చేపడుతూ సామాన్యులు, మధ్యతరగతి జనం గుండెల్లో టెన్షన్ పుట్టిస్తున్న హైడ్రా ఆగడాలకు తెలంగాణ హైకోర్టు చెక్ పెట్టింది. అమీన్ పూర్ ప్రాంతంలో చేపట్టిన కూల్చివేతలపై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వర్చువల్ గా హాజరయ్యారు. అమీన్ పూర్ తహసిల్దార్ స్వయంగా కోర్టుకు హాజరై కూల్చివేతలపై వివరణ ఇచ్చారు. బిల్డింగ్ ను 48గంటల్లో ఖాళీ చేయాలని నోటీస్ ఇచ్చి 40 గంటల్లో ఎలా నేలమట్టం చేస్తారని ను హైకోర్టు ప్రశ్నించింది. శని, ఆదివారాలు వీకెండ్స్ లోనే పనులు చేపట్టడం ఏంటి... సూర్యాస్తమయం అయ్యాక ఎందుకు కూల్చివేతలు చేస్తున్నారు ? సెలవుల్లో నోటీసులు ఇచ్చి అత్యవసరంగా కూల్చివేయడం ఎందుకు... బిల్డింగ్ ఖాళీ చేయకపోతే అత్యవసరంగా కూల్చేస్తారా ? ఇల్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఎందుకు ఇవ్వరు? అని కోర్టు ప్రశ్నించింది.



**రంగనాథ్‌కి తలంటిన హైకోర్టు**

## మూసీ పై పిటిషన్ల వెల్లువ

**అక్టోబర్ 15న తదుపరి విచారణ**

ఓ పక్క హైడ్రా, మరో పక్క మూసి పై నిర్వాస్తులు కోర్టును ఆశ్రయిస్తున్నారు. మూసి నిర్వాసితులపై మా ముందు 20 లంచ్ మోషన్ పిటిషన్లు ఉన్నాయనీ హైకోర్టు దుర్మాసనం తెలిపింది.రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపం ఉందినీ ఇవాళ వాదనల సందర్భంగా కోర్టు తెలిపింది.రికార్డ్స్ ను పరిశీలించకుండానే గుడ్డిగా ఎలా కూల్చివేస్తారని రంగనాథ ను న్యాయస్థానం ప్రశ్నించింది. అమీన్పూర్ తాసిల్దార్ హైడ్రా కమిషనర్ రంగనాథు చేస్తున్న పనులు కూడా హైకోర్టు సంతోషంగా లేదనీ హైడ్రా కేవలం కూల్చివేతలపైనే దృష్టి పెడుతున్నట్లు హైకోర్టు భావిస్తుందనీ తెలిపింది.

- ఆదివారమే కూల్చివేతలు ఎందుకు ?
- హైకోర్టు, ఛార్మినార్ ను కూడా కూల్చేస్తారా ?
- చంచల్ గూడ, చర్లపల్లి జైలుకు పంపితే తెలుస్తుంది
- హైడ్రా చీఫ్ రంగనాథ్ పై హైకోర్టు ఆగ్రహం

## హైకోర్టు, చార్మినార్ కూడా కూల్చేస్తారా ?

ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకు చర్యలు తీసుకుంటున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పిన సమాధానంపై ఆగ్రహం వ్యక్తం చేసింది తెలంగాణ హైకోర్టు. ఎమ్మార్వో అడిగితే గుడ్డిగా చర్యలు తీసుకుంటారా... రేపు చార్మినార్ తహసిల్దార్ అడిగితే... చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా ? అని ప్రశ్నించారు న్యాయమూర్తులు. అమీన్ పూర్ కూల్చివేతలపై విచారణ 15కు వాయిదా పడింది. అప్పటి దాకా యధాతథ స్థితిని కొనసాగించాలని హైడ్రా కమిషనర్ తో పాటు, అమీన్ పూర్ తహసిల్దార్ ను ఆదేశించింది హైకోర్టు. కౌంటర్లు దాఖలు చేయాలని కోరింది. అలాగే మూసీ ఇష్యూపైనా యాక్షన్ ప్లాన్ ఏంటో తెలపాలని హైకోర్టు ప్రభుత్వాన్ని కోరింది.

## ట్రాఫిక్ గురించి పట్టించుకోరా ?

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయనీ... మిగతా వాటిని పట్టించుకోకుండా... కేవలం కూల్చివేత్తలపైనే దృష్టిపెడతారా అని హైకోర్టు న్యాయమూర్తులు ప్రశ్నించారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉంది. అయినా పట్టించుకోవట్లేదు. మాదాపూర్ లో ప్రయాణానికి ఎంత టైమ్ పడుతుందో తెలుసా... అని ప్రశ్నించారు.




# లడ్డూలో కల్తీ ఎలా జరిగింది

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ జరగకముందే కల్తీ జరిగిందని ప్రకటన చేయడం భక్తుల మనోభావాలు దెబ్బతీస్తుందని పేర్కొంది. ఈ సందర్భంగా ఇరువాదనలు విన్న కోర్టు కనీసం దేవుడినైనా రాజకీయాల నుంచి దూరం పెట్టాలని సూచించింది. దాదాపు గంటపాటు సాగిన వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను అక్టోబర్ 3వ తేదీకి వాయిదా వేసింది.

## అక్టోబర్ 3కు విచారణ వాయిదా

తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఏపీ ప్రభుత్వం చేసిన ఆరోపణల మేరకు వైసీపీ రాజ్యసభ సభ్యుడు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి బీజేపీ నాయకుడు , న్యాయవాది సుబ్రహ్మణ్యస్వామితో సహ పలువురు న్యాయవాదులు సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ పై సోమవారం విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం తరపున సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు.



# బీజేపి రైతు హామీల సాధన దీక్ష..

జనపదం, హైదరాబాద్: గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపి సోమవారం ఇందిరా పార్కులో రైతు హామీల సాధన దీక్ష చేపట్టింది. బీజేఎల్పి లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఎంపీ లు అరవింద్, ఈటల రాజేందర్ తో పాటు ఎంపీలు ,ఎమ్మెల్యేలు, కిసాన్ మోర్చా నేతలు, రైతులు ,పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వెయి మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. పదేండ్ల బీఆర్ఎస్ రాచరికపు పాలనలో కేసీఆర్ ప్రజల్ని బానిసలా చూశారని అన్నారు. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ పాలన నడుస్తోందని, రైతులకు కాంగ్రెస్ పార్టీ పంగ నామాలు పెట్టిందని, ఏడాది పాలన లో కాంగ్రెస్ రైతులకు చేసిందేమి లేదని విమర్శించారు.

